## అంబేద్కర్ జయంతి వేడుకలకు ఆహ్వానం



ఎమ్మెల్యేను ఆహ్వానిస్తున్న సంఘం నాయకులు

సికింద్రాబాద్, ఏప్రిల్ 13: సీతాఫల్‌మండి ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం నాయకులు సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావుగౌడ్‌ను కలిశారు. అంబేద్కర్ జయంతికి ఆహ్వానించారు. అధ్యక్షుడు గరికపోగుల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సంఘం సభ్యులు కలిశారు. అందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అధ్యక్షుడు చంద్రశేఖర్ కోరారు.

## దేశ రెండో రాజధానిగా హైదరాబాద్ చేయాలి



మాట్లాడుతున్న ప్రొఫెసర్ వినోద్ కుమార్

ఉస్మానియా యూనివర్సిటీ: దేశ రెండో రాజధానిగా హైదరాబాద్‌ను కేంద్ర ప్రభుత్వం ప్రకటించడమే 134వ జయంతి సందర్భంగా ఆయనకు మనం అందించే నిజమైన నివాళి అని దక్షిణాది జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ అన్నారు. ఆదివారం తన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1955లో ఉత్తరభారత ఆధిపత్యానికి వ్యతిరేకంగా దేశంలో అతి పెద్ద రాష్ట్రాలైన యూపీ, బీహార్ ఎంపీ లను విభజించి మూడు కోట్ల జనాభాతో ఒక రాష్ట్రం చేయాలని ఉత్తరాదికి ఢిల్లీని దక్షిణాదికి హైదరాబాద్ ను దేశ రాజధానులుగా చేయాలని మొదటి రాష్ట్రాల విభజన కమిషన్ కు అంబేద్కర్ సూచించారని గుర్తు చేశారు. 70 ఏళ్ళు గడిచినా ఆయన ఆశయం నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ఆయన 134వ జయంతి రోజైనా కేంద్రం ఆ నిర్ణయం తీసుకొని దక్షిణాది ప్రజల సుదీర్ఘ కలను నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు.

# పార్కులను అభివృద్ధి చేస్తాం

● సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని




పద్మారావునగర్ పార్కులో సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

బన్సీలాల్‌పేట్, ఏప్రిల్ 13 : సనత్‌నగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఎంతో అభివృద్ధి చేసి ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలుపుకున్నానని మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. ఆదివారం పద్మారావునగర్ జీహెచ్‌ఎంసీ పార్క్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ అన్ని రకాల అభివృద్ధి పనులు చేపట్టి పార్కును అద్భుతంగా తీర్చిదిద్దినట్లు తెలిపారు. పార్క్ సమస్యలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకొస్తూ పార్క్ అభివృద్ధికి కృషి చేస్తున్న పార్క్ కమిటీ సభ్యులను అభినందించారు. పార్కులో అసాంఘిక కార్యకలాపాలు, ఆకతాయిల ఆగడాలను అరికట్టడానికి తన సొంత ఖర్చులతో సీసీ కెమెరాల ఏర్పాటు చేసిన వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మామిడి బాల్‌రెడ్డిని ఆయన అభినందించారు. అనంతరం పార్క్ వద్ద ముక్కా శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బన్సీలాల్‌పేట్ కార్పొరేటర్ హేమలత, పార్క్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు చంద్రశేఖర్, లాయక్, చక్రధర్ యాదవ్, జీకే రావు, కృష్ణారావు, డివిజన్ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, నాయకులు ఏసూరి మహేష్, వెంకటరమణ, అంబులెన్స్ సురేష్, శ్రీకాంత్ రెడ్డి, మహేందర్ గౌడ్, గజ్జెల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి



ఎమ్మెల్యే పద్మారావును కలిసి కోరుతున్న పలు సంఘాల నాయకులు

సికింద్రాబాద్, ఏప్రిల్ 13: మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని శాసనసభ ప్రాంగణంలో ఏర్పాటు చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరుతూ యునైటెడ్ పూలే ఫ్రంట్, తెలంగాణ జాగృతి సంస్థలు సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావుగౌడ్‌కు విన్నవించారు. జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పక్షాన వివిధ సంఘాల నేతలు బోళ్ళ శివశంకర్, అలకుంట హరి, సంపత్‌కుమార్, నరేశ్, గోపు సదానంద్, ప్రవీణ్ పాల్గొన్నారు. ఇందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని నాయకులు తెలిపారు.

## నాన్న బ్రో కథానిక ఆవిష్కరణ



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ట్రాఫిక్ డీసీపీ తేజావత్ రామదాసు

ముషీరాబాద్, ఏప్రిల్ 13: రామదాసు సాహితీ కళాసేవా సంస్థ ద్వితీయ వార్షికోత్సవం ఆదివారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో జరిగింది. ముఖ్యఅతిథులుగా ట్రాఫిక్ డీసీపీ తేజావత్ రామదాసు నాన్న బ్రో కథానికను ఆవిష్కరించారు. డా.వి.డి. రాజగోపాల్, రామకృష్ణ చంద్రమౌళి, గంటా మనోహర్‌రెడ్డి, రాధ, రామదాసు సాహితీ కళా సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు దూత రామకోటేశ్వరరావు, భీమా శ్రీనివాసరావు, డా.రవీంద్రబాబు, మోటూరి నారాయణరావు, చంద్రశేఖరరావు, గజవెల్లి సత్యనారాయణ స్వామి, మోదేపల్లి శీనమ్మ, దూత రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఫైర్ ఫైటర్ల పోరాటం వెలకట్టలేనిది



వారోత్సవాల గోడపత్రికను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

అమీర్‌పేట్, ఏప్రిల్ 13: క్షణకాలంలో ఆస్తులను ప్రాణాలను బుగ్గి చేసే అగ్ని ప్రమాదాల మంటలను అదుపులోకి తెచ్చే క్రమంలో ఫైర్ ఫైటర్లు తమ ప్రాణాలకు తెగించే కృషి మరువలేనిదని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. ఈనెల 14 నుంచి 20 వరకు జరిగే అగ్నిమాపక వారోత్సవాలకు సంబంధించిన గోడ పత్రికను స్టేషన్ ఫైర్ ఆఫీసర్ పూర్ణకుమార్, లీడింగ్ ఫైర్ మాన్ ఎనపోతుల రాజు, ఫైర్ ఫైటర్లు అర్జున్, ప్రసాద్, రాజశేఖర్‌తో కలిసి ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ 1944 ఏప్రిల్ 14 ముంబై డాకుయార్డ్ లో సంబవించిన అగ్ని ప్రమాదంలో వేలాదిమందిని కాపాడే ప్రయత్నంలో 800 మంది ప్రజలతో పాటు 66 మంది ఫైర్ ఫైటర్స్ తమ ప్రాణాలను పణంగా పెట్టిన ఘటనను గుర్తు చేశారు. కార్యక్రమంలో బేగంపేట కార్పొరేటర్ మహేశ్వరి పాల్గొన్నారు.

### డిప్యూటీ మేయర్ ఆధ్వర్యంలో..

ఉస్మానియా యూనివర్సిటీ: అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్‌ను గ్రేటర్ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత తార్నాకలోని డిప్యూటీ మేయర్ నివాసంలో ఆవిష్కరించారు. ప్రతి ఒక్కరూ అగ్ని ప్రమాదాల నియంత్రణ, అవగాహనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు శోభన్‌రెడ్డి, ఎస్.ఎఫ్.ఓ రామకృష్ణారెడ్డి, ఎల్.ఎఫ్. గోవింద్, ఫైర్‌మన్ రాజారెడ్డి, విజయభాస్కర్, రమేష్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలి

బన్సీలాల్‌పేట్, ఏప్రిల్ 13: సనత్‌నగర్ జోన్ బన్సీలాల్ పెట్ లోని అంబేద్కర్, జగ్జీవన్ రామ్ విగ్రహాల వద్ద ఐద్వా ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఐద్వా సెంట్రల్ సిటీ ఉపాధ్యక్షురాలు శారద మాట్లాడుతూ నిత్యం పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలు, చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు పడుతూ జీవిస్తున్న ప్రజలపై మోడీ ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ పై రూ 50 పెంచి సామాన్య ప్రజల మీద కోట్లాది రూపాయలు భారాలు వేయడం న్యాయమేనా అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలు ప్రజలపై భారాలు వేస్తూ కార్పొరేట్లకు వరాలు కురిపిస్తున్న తీరు చూస్తుంటే అచ్చే దిన్ అంటే ఇదేనా? అని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం ఈ ప్రజా వ్యతిరేక నిర్ణయాలు వెనక్కి తీసుకోక పోతే ప్రజల అగ్రహాన్ని చూడాల్సివస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు విజయలక్ష్మి, హేమలత, స్వరూప, లత, పూలమ్మ, కళావతి, నందిని, శ్రావణి, తదితరులు పాల్గొన్నారు.



బన్సీలాల్‌పేట్‌లో ఐద్వా ఆధ్వర్యంలో ధర్నా చేసిన మహిళలు

## వంశీ ఉగాది పురస్కారాల ప్రదాన ఉత్సవం



మోహన్‌దాస్‌కు అవార్డు అందజేస్తున్న మండలి బుద్ధప్రసాద్, వంశీ రామరాజు

ముషీరాబాద్, ఏప్రిల్ 13: వంశీ ఇంటర్నేషనల్ ఇండియా ఆధ్వర్యంలో ఆదివారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో అంతర్జాతీయ ఉగాది పురస్కారాలు ప్రదానం చేశారు. ముఖ్యఅతిథిగా అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పాల్గొని వివిధ రంగాలకు ప్రముఖులతో పాటు 12 దేశాల నుంచి ఎంపిక చేసిన వారికి అవార్డులు అందించి సత్కరించారు. ప్రముఖ వైద్యుడు కాకర్ల సుబ్బారావు పేరిట కిమ్స్ డైరెక్టర్ బొల్లినేని కృష్ణయ్యకు పురస్కారాన్ని, న్యూరాలజిస్ట్ డాక్టర్ మోహన్‌దాస్‌కు పింగళి వెంకయ్య అవార్డును, పీవీ మనోహర్‌రావుకు సినీ నటుడు చంద్రమోహన్ స్మారక అవార్డును, సినీనటి కవితకు అవార్డు అందజేశారు. ఆచార్య నిత్యానంద, రేలంగి నరసింహారావు, వంశీ రామరాజు, రాధిక, టి.సుధ, శైలజ, రామరాజు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలకు తగిన గుర్తింపు



పాశం రవిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్, ముఠా జయసింహ

చిక్కడపల్లి, ఏప్రిల్ 13: పార్టీ కోసం పని చేసే నాయకులకు కార్యకర్తలకు తగిన గుర్తింపు లభిస్తుందని లభిస్తుందని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పాశం రవి జన్మదినం సందర్భంగా ఆదివారం ఎమ్మెల్యే గోపాల్, బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జయసింహ ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ కోసం అంకితభావంతో పని చేసే కార్యకర్తలకు అన్ని విధాలుగా ప్రోత్సాహం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బీఎన్ శ్రీనివాస్‌యాదవ్, పాస్టర్ సీహెచ్ లెనియల్, ప్రభాకర్, శామ్యూల్, డేవిడ్, రోజా, కిషోర్, హరీష్, బీఆర్ఎస్ నాయకులు పున్న సత్యనారాయణ, శ్రీకాంత్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## నిరాశ్రయులకు అన్నదానం



అన్నదానం చేసిన స్కై ఫౌండేషన్ ప్రతినిధులు

బన్సీలాల్‌పేట్, ఏప్రిల్ 13: పుట్‌పాత్‌లపై ఉన్న అనాథలు, నిరాశ్రయులకు అన్నదానం చేశామని స్కై ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్.వై.సంజీవకుమార్, ఉపాధ్యక్షురాలు పావని. తెలిపారు. సభ్యులు శిరీష, అఖిల్, ఇఫ్రాన్, ఆంజనేయులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు టీచర్స్‌ను రెగ్యులరైజ్ చేయాలి

ఉస్మానియా యూనివర్సిటీ: రాష్ట్రంలోని 12 వర్సిటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలని యూనివర్సిటీల కాంట్రాక్టర్ అధ్యాపకుల సంఘం ప్రతినిధులు డిమాండ్ చేశారు. వారం రోజులుగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం ఇప్పటి వరకు తమకు ఎలాంటి హామీ ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తు కార్యాచరణపై చర్చించేందుకు ఓయూలో వివిధ వర్సిటీల సంఘాల ప్రతినిధులు సమావేశం అయ్యారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో పలువురు మాట్లాడుతూ ఇకపై అన్ని యూనివర్సిటీల్లో ఉద్యమాలను ఉధృతం చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈనెల 15న రోజు నిరవధిక సమ్మెకు నోటీసు ఇచ్చి ధర్నా కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించామని వివరించారు. 16, 17 తేదీల్లో ఇందిరా పార్క్ ధర్నాచౌక్ వద్ద మహాధర్నా నిర్వహించనున్నట్లు ప్రకటించారు. 19వ తేదీ నుంచి నిరవధిక సమ్మె చేయనున్నట్లు తెలిపారు.

## గుండెడప్పు కనకయ్య గ్రంథాల ఆవిష్కరణ

చిక్కడపల్లి, ఏప్రిల్ 13: బంధు సొసైటీ హైదరాబాద్ ఆధ్వర్యంలో గుండెడప్పు కనకయ్య గ్రంథాల ఆవిష్కరణ సభ ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సొసైటీ అధ్యక్షుడు పల్లెల వీరస్వామి ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మందుల సామేల్ దీర్ఘ కవితా కావ్యం వర్గీకరణే హైటెక్ ఔషధం పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ది ఫేడెడ్ కలర్స్ పుస్తకం ఆవిష్కరించారు. ఆలిండియా కాంగ్రెస్ కమిటీ సభ్యుడు డాక్టర్ ఎ.సంపత్‌కుమార్ కవితా కావ్యం మాదిక్కేక పుస్తకాన్ని ఆవిష్కరణ. విశ్రాంత ప్రొ.ముత్తయ్య, విశ్రాంత అధికారి భారత్‌భూషణ్ పాల్గొన్నారు.

## తార్నాకలో చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న డిప్యూటీ మేయర్ శ్రీలత

ఉస్మానియా యూనివర్సిటీ: సత్యసాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో తార్నాక బస్ స్టాప్ లో ఏర్పాటు చేసిన మజ్జిగ, చలివేంద్రం ఏర్పాటు చేశారు. కేంద్రాన్ని నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత, టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు శోభన్‌రెడ్డి ప్రారంభించారు. వేసవిలో పెరిగే ఉష్ణోగ్రతల వల్ల ప్రజలు ఇబ్బంది పడకుండా చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అవసరమన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మంచి మార్పులను తీసుకువస్తాయని చెప్పారు. కార్యక్రమంలో సత్యసాయి సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## బాధ్యతగల ఉత్తమ పౌరుడు బాల్‌రెడ్డి



బన్సీలాల్‌పేట్, ఏప్రిల్ 13: సమాజంలో అందరూ బాగుండాలి అనే మంచి ఉద్దేశంతో ఉత్తమ పౌరుడిగా సేవలందిస్తున్న మామిడి బాల్‌రెడ్డిని అందరూ అభినందిస్తున్నారు. పద్మారావునగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా, పార్కు వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా తన సొంత ఖర్చులతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి అందరికీ ఆదర్శంగా నిలిచాడు. ఆదివారం వాటిని ప్రారంభించిన సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని బాల్‌రెడ్డిని అభినందించారు. పార్కులో కొత్తగా 8 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. జాగ్రత్త అంటూ హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేశారు. వాకింగ్ చేసే వాళ్లకు ధైర్యం అందించడానికి, పని చేస్తున్న సిబ్బంది గమనించడానికి, పార్కు బయట వాహనాలపై నిఘా పెట్టాలని ఉద్దేశంతో రూ.90 వేలతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశానని బాల్‌రెడ్డి తెలిపారు.

**నగర పోలీసుల ప్రశంసలు:** అంతకు ముందు తాను నివసించే బ్రూక్ బాండ్ కాలనీలో కూడా సీసీకెమెరాలు ఏర్పాటు చేయడంతో దొంగతనాలను నివారించగలిగామని బాల్‌రెడ్డి అన్నారు. 11 ఏండ్ల క్రితం అప్పటి నగర సీపీ మహేందర్‌రెడ్డి తనని పిలిచి సన్మానించారని తెలిపారు.

# రజతోత్సవ సభను విజయవంతం చేయాలి



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్



భోలక్‌పూర్‌లో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే ముఠా గోపాల్, తదితరులు

ముషీరాబాద్, ఏప్రిల్ 13: బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ పిలుపునిచ్చారు. ఆదివారం సత్య నగర్ కమిటీ హాల్‌లో అడిక్‌మెట్ డివిజన్ కార్యకర్తల సమావేశం డివిజన్ అధ్యక్షుడు బి.శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ వరంగల్‌లో 27న జరిగే రజతోత్సవ సభకు పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలిరావాలని, వారితో పాటు బీఆర్ఎస్ అభిమానులను తరలించాలని సూచించారు. డివిజన్ల వారిగా సమావేశాలు నిర్వహించుకొని కార్యచరణ రూపొందించుకోవాలని సూచించారు. డివిజన్‌ను గులాబీ, జెండాలు ఫ్లెక్సీలతో ముస్తాబు చేయాలని, ప్రతిబస్తీలో గులాబీ జెండా ఎగరవేసి ర్యాలీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు ముఠా జయసింహ, సురేందర్, శ్యాంసుందర్, మాధవ్, నేత శ్రీనివాస్, సయ్యద్ అస్లాం, బొట్టు శ్రీనివాస్, రోషన్ బాలు, యూనస్, ఎర్రం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### సభను విజయవంతం చేయాలి.

కవాడిగూడ, బీఆర్ఎస్ బహిరంగ సభను విజయవంతం చేయాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ పిలుపునిచ్చారు. భోలక్‌పూర్ బీఆర్ఎస్ అధ్యక్షుడు వై.శ్రీనివాసరావు అధ్యక్షతన రజతోత్సవ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హాజరు కానున్న బహిరంగ సభకు ప్రతి డివిజన్ నుంచి ఐదు వందల మంది నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. జకార్యక్రమంలో బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జయసింహ, నాయకులు బింగి నవీన్, మమ్మద్ అలీ, రహీం, షరీఫ్, శంకర్ గౌడ్, ఆనంద్, మునావర్‌చాంద్, ఆర్.శ్రీనివాస్, చాంద్‌పాషా పాల్గొన్నారు.

### రాంనగర్ డివిజన్‌లో..

చిక్కడపల్లి: బీఆర్ఎస్ సభనువిజయవంతం చేయాలని ఎమ్మెల్యే ముఠా గోపాల్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాంనగర్ బీఆర్ఎస్ డివిజన్ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. డివిజన్ అధ్యక్షుడు శంకర్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. కార్యక్రమంలో నాయకులు ముఠా జయసింహ, ఇంద్రసేనారెడ్డి, ముదిగొండ మురళి, ముక్తా హుస్సేన్, గోక నవీన్, జ్ఞానేశ్వర్ గౌడ్, జనార్దన్, జయదేవ్, శివకుమార్, పుట్టమడుగు మధు, ప్రవీణ్, శ్రీకాంత్, వెంకటేష్, మహిళా నాయకులు నీల, తులసి, కల్పన పాల్గొన్నారు.

## అసైన్డ్ భూములకు యాజమాన్య హక్కులు కల్పించాలి

చిక్కడపల్లి, ఏప్రిల్ 13: అసైన్డ్ భూములకు యాజమాన్య హక్కులు కల్పించాలని తెలంగాణ అసైన్డ్ ల్యాండ్ వెల్ఫేర్ అసోసియేషన్, దక్షిణాది జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ అసైన్డ్ ల్యాండ్ వెల్ఫేర్ అసోసియేషన్, దక్షిణాది జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. హక్కుల కోసం ఈ నెల 19న నిర్వహించన్ను మహాధర్నా పోస్టర్ను ఆవిష్కరించారు. వినోద్‌కుమార్ మాట్లాడుతూ 1977 పిఓటి చట్టాన్ని రద్దు చేయాలని, బస్తీల్లోని ఇండ్లను క్రమబద్ధీకరించాలని, రిజిస్టర్ కానీ అసైన్డ్ భూములను అసైన్ చేయాలని, అన్యాక్రాంతమైన భూములను తిరిగి అసైన్డ్ దారులకే కేటాయించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ అధికార ప్రతినిధి విజయ ఆర్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. పదేండ్లలో కేసీఆర్ గొప్ప పాలన చేశారన్నారు. యాజమాన్య హక్కులకు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షుడు ఎర్రోళ్ల శివయ్య, సలహాదారులు సుదర్శన్ రావు, సీపీఎం నేత వెంకట్ రాములు, పద్మ, శంకర్, సత్యనారాయణ పాల్గొన్నారు.

### 15న ఉచిత వైద్య శిబిరం

అమీర్‌పేట్: ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ, యూరాలజీ ఆధ్వర్యంలో 15న ఎస్సార్‌నగర్‌లోని వయోధికుల మండలి కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరం జరుగుతుందని మండలి అధ్యక్షుడు భరత్‌ప్రసాద్ దూబే తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి శిబిరం ప్రారంభమవుతుందని చెప్పారు. ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకోవచ్చని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

## యువతను ప్రోత్సహించేందుకు టోర్నమెంట్

చిక్కడపల్లి, ఏప్రిల్ 13: యువతను ప్రోత్సహించడానికి వారిలో టాలెంట్, నైపుణ్యాన్ని మెరుగుపరచడానికి వీర లింగాయత్ లింగ బలిజ సంఘం ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సంఘ ఆధ్వర్యంలో ఆదివారం సుందరయ్య ఒదిన కేంద్రంలో సమావేశం నిర్వహించారు. సంఘం ప్రధాన కార్యదర్శి దినేష్ పాటిల్, గౌరవ అధ్యక్షుడు ఎం.ఈశ్వరప్పలో టోర్నమెంట్ రూల్స్ పుస్తకాన్ని, కప్పును ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ ఈ నెల 23 నుంచి మే 1 వరకు టోర్నమెంట్ జరుగుతుందని తెలిపారు. కోశాధికారి రాజప్ప, ఆర్గనైజ్మెంట్ చైర్మన్ రాజశేఖర్, అజయ్ కుమార్, ప్రవీణ్‌కుమార్, శివచరణ్, తదితరులు పాల్గొన్నారు

## బేడ బుడగ జంగాలకు ప్రాధాన్యత ఇవ్వాలి

చిక్కడపల్లి, ఏప్రిల్ 13: స్థానిక సంస్థ ఎన్నికల్లో బేడ బుడగ జంగాలకు ప్రాధాన్యత బేడ బుడగ జిల్లా హక్కుల పోరాట సమితి(బీజే హెచ్ పి ఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు సిరిగిరి మన్యం అన్ని పార్టీలను కోరారు.బేడ బుడగ జిల్లా హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బి జె హెచ్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు సిరిగిరి మన్యం , జాతీయ అధ్యక్షుడు కోడిగుంట నరసింహ, రాష్ట్ర అధ్యక్షులు కడమంచి సహదేవుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఎస్సీ 59 కులాల్లో బేడ బుడగ జంగం కులం ఒకటని అన్నారు, స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడుస్తున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం రావలసిన రిజర్వేషన్లు ఇప్పటివరకు తమకు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు ఒక ఎమ్మెల్యే ఎంపీ ఎంపీ కూడా లేరని తెలిపారు. ఎస్సీ గ్రూప్ వన్ జాబితాలో లో కులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు, స్థానిక సంస్థల ఎన్నికలలో బేడ బుడగ జంగాలకు రాజకీయంగా ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కళ్లెం శ్రీనివాస్ , కళ్లెం రాజు,రాంబాబు, .చల్ల బాలరాజు,. గగనం వెంకటస్వామి,. రమేష్ .సిరిగిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మేలిమి చింత పుస్తకావిష్కరణ

చిక్కడపల్లి, ఏప్రిల్ 13: రచయిత ప్రమోద్ ఆవంచ రచించిన మేలిమి చింత పుస్తకావిష్కరణ సభ ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది. ప్రముఖ కవి యాకూబ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వీక్షణం ఎడిటర్ వేణుగోపాల్, సుంకిరెడ్డి నారాయణరెడ్డి హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించారు. డాక్టర్ చంద్రమోహన్, రావుల చంద్రశేఖర్‌రెడ్డి, గులాబీల మల్లారెడ్డి, రూప్‌కుమార్ డబ్బీకార్, పాలకుర్తి కృష్ణమూర్తి, నాగభూషణం, మనోహర్ రావు, కందుకూరి అంజయ్య పాల్గొన్నారు.

## టెక్ మహీంద్రా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ

బన్సీలాల్‌పేట్, ఏప్రిల్ 13: టెక్ మహీంద్రా ఫౌండేషన్ ఫర్ డిజిటల్ టెక్నాలజీ ఆధ్వర్యంలో వివిధ సాఫ్ట్‌వేర్ కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇస్తున్నారు. సికింద్రాబాద్‌లోని క్లాక్‌టవర్ వద్ద సంస్థ కార్యాలయం లో డిమాండ్ ఉన్న గ్రాఫిక్ డిజైన్, జావా ఫుల్‌స్టాక్, డిజిటల్ మార్కెటింగ్ కోర్స్‌లో 3 నెలల నైపుణ్య శిక్షణ, ప్లేస్‌మెంట్ అందిస్తున్నామని తెలిపారు. ఇంటర్మీడియట్, డిప్లొ మా, గ్రాడ్యుయేషన్, ఇంజినీరింగ్ చదివిన 20 నుంచి 30 ఏండ్ల యువత కోర్స్‌ల్లో అడ్మిషన్ పొందవచ్చునని, వివరాలకు సెల్ నంబర్ 73373 32605, 73306 13724లో సంప్రదించాలని కోరారు.

### ఉచిత శిక్షణ

బన్సీలాల్‌పేట్, ఏప్రిల్ 13: జనహిత సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏసీ, రిఫ్రిజిరేటర్, వాషింగ్ మెషిన్, ఎయిర్ కూలర్, గీజర్ల రిపేరింగ్‌లో 30 రోజుల ఉచిత శిక్షణ అందిస్తున్నామని సంస్థ మేనేజింగ్ ట్రస్టీ నర్సింహమూర్తి తెలిపారు. బోలక్‌పూర్, ముషీరాబాద్ చౌరస్తాలో ఉన్న కేంద్రంలో ఏప్రిల్ 15 నుంచి బ్యాచ్ ప్రారంభం అవుతుందని, 18 ఏళ్ళ నిండిన యువత నంబర్ 81068 87523లో సంప్రదించాలని కోరారు.

## మున్నూరుకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

కవాడిగూడ, ఏప్రిల్ 13: మున్నూరు కాపులకు 5 వేల కోట్ల నిధులతో ఫైనాన్స్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని మున్నూరు కాపు ఆత్మగౌరవ మహాధర్నా సేన రాష్ట్ర కన్వీనర్ శ్రీనివాస్‌పటేల్ డిమాండ్ చేశారు. న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ ఆత్మగౌరవ మహాధర్నా సేన ఆధ్వర్యంలో ఆదివారం ఇందిరాపార్కు వద్ద ధర్నా నిర్వహించారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న శిబిరాన్ని సందర్శించి మద్దతు పలికారు. ధర్నాలో మహాధర్నా సేన నాయకులు సందీప్, మహేష్, రాములు, అర్జున్, సాయన్న, ప్రభాకర్ పాల్గొన్నారు.